

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 4 | అక్టోబర్ | 2025 | పేజీలు : 18


# విజయోస్తు



- అంబరాన్నంటిన సంబురం
- ఉమ్మడి జిల్లాలో ఘనంగా విజయదశమి వేడుకలు
- పాల పిట్ట దర్శనం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- రావణాసుర దహనం
- బాంబుల మోతతో దద్దరిల్లిన వేడుకల ప్రాంగణాలు
- వేలాదిగా తరలి వచ్చిన ప్రజలు
- ఉర్స్ రంగలీలా మైదానంలో నిర్వహించిన దసరా సంబరాల వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్:

ఉమ్మడి జిల్లాలో గురువారం విజయదశమి వేడుకలు అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. వరంగల్ నగరంలోని ఉర్స్ రంగలీలా మైదానంలో నిర్వహించిన దసరా సంబరాలలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దసరా అంటే సంబురాలు. ఇంటిల్లిపాది కలిసి సంతోషంగా జరుపుకునే వేడుక. దసరా వచ్చింది, సంబురాలు తెచ్చింది. వచ్చే ఏడాది దాక గుర్తిండిపోయేలా జ్ఞాపకాలను మిగిల్చింది. ఆయుధ పూజలు, జమ్మి చెట్టుకు పూజలు, జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకుని మిగతా 2లో..



## గాంధీకి ఘన నివాళులర్పించిన మంత్రి సీతక్క

### దసరా సందర్భంగా ఆయుధ పూజలో పాల్గొన్న మంత్రి



ములుగు టౌన్, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : గాంధీ జయంతి సందర్భంగా ములుగు జిల్లాలో ఘనంగా నివాళులర్పించారు. ములుగులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి సీతక్క కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు మిగతా 2లో..



3 లో

## అంగ రంగ వైభవంగా శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం

- అంగ రంగ వైభవంగా చక్ర తీర్థోత్సవం
- అమ్మ వారికి సామ్రాజ్యపట్టాభిషేకం
- ముగిసిన దేవిశరన్నవరాత్రుల మహోత్సవాలు
- విజయదశమి రోజున అమ్మవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 80 వేలమంది

### చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే

## దసరా పండుగ

### రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

- అంగరంగ వైభవంగా విజయదశమి వేడుకలు
- రంగలీల మైదానంలో 70 అడుగుల రావణ ప్రతిమ దహనం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



2 లో

# విజయోస్తు...

మొదటి పేజీ తరువాయి..

శుభాకాంక్షలు తెలపుకోవడం , స్నేహితుల కబుర్లు, ఆత్మీయులు, చుట్టాల పలకరింపులు , పిండి వంటల ఘుమఘుమలు ఇలా ఎన్నో ప్రత్యేకతలు విజయదశమి సొంతం. సాయంత్రం ఆలయాలతో పాటు గ్రామ శివారులోని జమ్మి చెట్టు వద్ద పూజలు చేసి ఒకరికొకరు జమ్మి ఆకు లు ఇచ్చికొని అలయ్ బలయ్ చేసుకున్నారు. పాల పిట్ట దర్శనం చేసుకొని పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి రావణ దహనం చేశారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన దర్గామాతలను నిమజ్జనానికి తరలించారు. ఎక్కడ చూసినా పల్లెలన్ని సందడిగా కళకళాడుతూ కనిపించాయి. గ్రేటర్ వరంగల్ రైల్వే గేట్ ప్రాంతం ఉర్సు రంగలీలా మైదానంలో 70 అడుగుల రావణ ప్రతిమను మంత్రి కొండా సురేఖ శాసన మండలి ఉప సభాపతి బండా ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజీపాయి తో కలిసి ఆటోమెటిక్ స్విచ్ అన్ చేసి రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు.

## గాంధీకి ఘన నివాళి

వరంగల్ ,అక్టోబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: మాహత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా గురువారంవరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టరేట్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## గాంధీకి ఘన నివాళులర్పించిన మంత్రి సీతక్క



మొదటి పేజీ తరువాయి..

స్వాతంత్ర్య పోరాటంలో అహింసా మార్గంలో పోరాటం చేసిన గాంధీ మహాత్ముడు అందరికీ ఆదర్శనీయుడన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కలెక్టరేట్ లో సైతం గాంధీ మహాత్మునికి సిబ్బంది నివాళులర్పించారు.

ఆయుధ, వాహనాల పూజలో పాల్గొన్న మంత్రి

విజయదశమి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో తన వ్యక్తిగత సిబ్బంది ఆయుధ పూజలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లలో తనకు ఎల్లవేళలా అండగా ఉంటున్న సిబ్బందిని సన్మానించారు. అనంతరం వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా దుర్గామాత ఊరేగింపులో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా అమ్మవారి రథం ముందు మహిళలతో కలిసి మంత్రి నృత్యం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





# చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే దసరా పండుగ



వరంగల్, అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతమే దసరా పండుగ అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగరంలోని ఉర్స్ రంగాలీలా మైదానంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాలు అంబరాన్నంటాయి. వేడుకల్లో ముఖ్య అతిధులుగా హాజరైన శాసనమండలి ఉప సభాపతి బండ ప్రకాష్,నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి సలిమాలతో కలసి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆటోమెటిక్ స్విచ్ ఆన్ చేసి , రావణ వధ, దసరా వేడుకలను ప్రారంభించారు.దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, జనరల్ సెక్రెటరీ మేడిది మధుసూదన్, ట్రస్ట్ చైర్మన్ కోటేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పది తలలతో కూడిన 70 అడుగుల రావణ ప్రతిమ దహన ఘట్టం నేత్రపర్వంగా జరిగింది. మిరుమిట్లు గొలుపే వెలుగుల్లో బాణసంచా పేలుళ్లతో ప్రాంగణమంతా మార్మోగింది. అంతకుముందు కరీంబాద్ రామస్వామి గుడి నుండి సీతారామాంజనేయ, లక్ష్మణుడి విగ్రహాలను రథంపై ప్రతిష్టించి వేలాది మంది వెంటరాగా, కోలాటం డప్పు చప్పుళ్ళు, వాయిద్యాలు భజనలు నృత్యాల నడుమ రంగలీల మైదానికి చేరుకున్నారు. అనంతరం షమీ పూజ, పాలపిట్ట దర్శనం నిర్వహించారు.వేడుకల్లో పేరిణి శివతాండవం, కూచిపూడి నృత్యాలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, రాణిరుద్రమ్మ, జానపద గేయాలు తెలంగాణ ఆటపాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. యువతి యువకులు కేరింతలు కొడుతూ సంబరాల్లో మునిగితేలారు.చెడుపై విజయం సాధించిన రోజునే ప్రజలు విజయదశమిగా జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. వేడుకలకు ప్రారంభించిన మంత్రి దసరా విశిష్టతను గురించి కులంకశంగా వివరించారు. రంగలీలా మైదానంలో భక్తుల సౌకర్యార్థం జిల్లా యంత్రాంగం, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడంపై మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నగర నలుమూలల నుండి వచ్చిన ప్రజలకు ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి, నగర మేయర్ తో కలసి రంగశాయిపేట, కొత్తవాడ, తోట మైదానం ఆప్రాంతాలలో జరిగిన సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు మరుపల్ల రవి, పోశాల పద్మ, ముష్కమల్ల అరుణ, జలగం అనిత, స్థానిక ప్రజాప్రతినిధులు, జిడబ్ల్యూఎంసీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని దంపతులు

హనుమకొండ టౌన్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: విజయదశమి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె అల్లుడు డాక్టర్ నాయిని గోధా విష్ణువర్ధన్ రెడ్డి లు మొదటగా భద్రకాళి అమ్మవారిని ఆ తరువాత వేయిస్తంభాల ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యలతో నిండునూరేళ్ళు వర్థిల్లెలా దీవించాలని ఆ అమ్మవార్లను కోరుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో పాటు వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.







## అంగ రంగ వైభవంగా

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం

**అంగ రంగ వైభవంగా చక్ర తీర్థోత్సవం**

**అమ్మ వారికి సామ్రాజ్యపట్టాభిషేకం**

**ముగిసిన దేవిశరన్నవరాత్రుల మహోత్సవాలు**

**విజయదశమి రోజున అమ్మవారిని దర్శించుకున్న**

**భక్తుల సంఖ్య 80 వేలమంది**

హనుమకొండ, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవాలయంలో శుక్రవారం శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం అమ్మ వారికి శతఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో అందంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు విజయదశమితో ముగిశాయి. ఉదయం నిత్యా హ్నికం నిర్వర్తించి కలశోద్వాసన జరిపి అమ్మ వారికి సామ్రాజ్య పట్టాభిషేకము జరిపిన పిమ్మట చక్రతీర్థోత్సవం (చక్రస్నానం) ద్వజావరోహణం నిర్వహించారు. సుమారు 80 వేల మంది భక్తులు విజయదశమి రోజున అమ్మ వారిని దర్శించుకున్నారు. శమీ వృక్షానికి పూజ చేసి శమీ పత్రాలను భక్తులు పరస్పరం పంచుకున్నారు.









## బొల్లె బిక్షపతిని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

పరకాల, అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న మాజీ జడ్పిటిసి బొల్లె బిక్షపతిని శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మాజీ ఎమ్మెల్యే కోరారు. బిక్షపతి కుటుంబానికి అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు. పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**కార్యకర్తలకు అండగా ఉంటాం**

**వ్యక్తుల కన్నా పార్టీ ప్రయోజనాలే ముఖ్యం**

**నా ఆఖరి బొట్టు వరకు కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తా**


**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**పార్టీ కోసంపని చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం**

గోవిందరావుపేట, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య)స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ పిలుపునిచ్చారు. మండలంలోని చల్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచేల కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని, ప్రభుత్వం వచ్చిన సంవత్సరంన్నర కాలంలో ప్రజా ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత డ్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, అలాగే రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ దక్కుతుందని అన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరానికి కూడా 12000 రూపాయల భరోసా అందించాం అని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా రైతు కూలీలకు కూడా సంవత్సరానికి 12000 రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు మంత్రి సీతక్క, నేను అంటగా ఉంటామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 3500 ఇండ్లు వస్తే, ములుగు నియోజకవర్గానికి 5000 ఇండ్లు ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అలాగే మొదటి విడత లాగే రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. వ్యక్తిగత పదవుల కన్నా పార్టీ శ్రేయస్సే ముఖ్యం అని, పార్టీ కంటే గొప్పది ఏది లేదని, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జనాభా దామాషా, రొటేషన్ పద్ధతి ద్వారా ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ పీఠం ఎస్టీ మహిళకు దక్కిందని, పార్టీ ఎవరికి జెడ్పీ సీటు ఇచ్చిన నేను పని చేస్తా, కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని అన్నారు. కన్నతల్లి లాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలదని, కార్యకర్తలను కాపాడాల్సిన బాధ్యత మాది అని, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావులతో పాటుగా గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.



# మూలాలు మర్చిపోతే భవిష్యత్ ఉండదు



మనోహర్ జీ స్పష్టం చేశారు.

## సనాతన ధర్మం శాశ్వతం

దేశం, సర్వమతాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలి

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ

దసరా రోజు అన్ని కుటుంబాలను ఒకేచోట కలపడం అభినందనీయం

జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్

ములుగులో వైభవంగా రావణ వధ



ములుగుటౌన్, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ సూర్య : భారతీయ మూలాలను మర్చిపోతే భవిష్యత్ ఉండదని, యుగాలు మారినా సనాతన ధర్మం శాశ్వత మని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, భగవద్గీత ప్రచారకులు శ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీ అన్నారు. భారత దేశంతోపాటు సర్వమతాలను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని పిలుపునిచ్చారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో విజయదశమిని పురస్కరించుకొని గురువారం నిర్వహించిన రావణా సురవధ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కూచిపూ డి నృత్యాలు, జానపద గీతాలు, దేశభక్తి, సినీగీతాలు, మిమిక్రీతో ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా హాజరైన రాధామనోహర్ స్వామీజీ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి, పది దుర్గునాలను మనోలో నుంచి పారదోలడానికి రావణాసురవధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అధర్మంపై ధర్మం, అసత్యంపై సత్యం, తప్పు పై ఒప్పు  విజయం సాధించిందన్నారు. సనాతన ధర్మంలో అందరూ బాగుండాలని కోరకుంటామని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ, విజయదశమి లాంటి పండుగలు ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయన్నారు. దేశం కోసం, ధర్మం కోసం యువత పాటుపడాలని, దేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసేవారిని వదిలేదన్నారు. ప్రతీ ఒక్కరూ శారీరక, మానసిక, ఆర్థిక, ఆధ్మాత్మిక, సామాజిక, రాజకీయ ఎదుగుదల సాధించాలని పిలుపునిచ్చారు.

### - వందేళ్లు నిండిన ఆర్ఎస్ఎస్ ప్రయాణం

ప్రపంచంలోనే భారతదేశాన్ని గొప్పస్థానంలో నిలబెట్టిన మహనీయులను నిర్మాణం చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ల పండుగను జరుపుకుటోందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామ రాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, చాకలి ఐలమ్మ, కొమురం భీం, రాణీ రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి, అబ్దుల్ కలాం, బిస్మిల్లా ఖాన్, తదితర నేతలు పుట్టిన దేశంలో మనం ఉన్నామని, వారి వలె మన చరిత్ర కూడా గొప్పగా చెప్పుకునే జీవించాలన్నారు. స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని, విమర్శలు చేసే విదేశీయులకు భారత ఖ్యాతి, ఐక్యతను చాటాలని సూచించారు. భారతదేశంలో సెక్యులరిజం అనే పదం కేవలం ఒక వర్గానికి మాత్రమే అమలు అవుతోందని విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ గడ్డపై రాముడిని చూసిన రామదాసు పుట్టిన గడ్డ పై మనం ఉన్నామన్నారు. యువత కాలక్షేపం చేయకుండా దేశం కోసం, ధర్మం కోసం, సమాజం కోసం పాటుపడాలని, అందుకు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలని, దాని ద్వారా పిల్లలు సంస్కారవంతులుగా తీర్చిదిద్దబడతారని, ధర్మాన్ని గౌరవించే ప్రతీ ఒక్కరిని మనం కూడా గౌరవించాల్సిందేనని రాధా మనోహర్ జీ స్పష్టం చేశారు.





### - వందలమందిని ఒక్కచోట చేర్చి పండుగ జరపడం విశేషం : ములుగు సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్

ములుగు జిల్లా కేంద్రంలో దసరా సందర్భంగా నిర్వహించిన రావణాసురవధ విశేషంగా ఆకట్టుకుందని, పండుగపూట ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేలాదిమంది కుటుంబాలను ఒకేచోట చేర్చి పండుగ జరుపుకోవడం సంతోషకరమని ములుగు కోర్టు సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ అన్నారు. ధర్మం కోసం చేసే కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మంచి కోసం చేసే ప్రతీ పనిలో తాను పాలుపంచుకుంటానని పేర్కొన్నారు. అనంతరం సీనియర్ పాత్రికేయులకు రావణ వద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సదర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మల్లెపందిరి, నాగుపాము బుసలు కొట్టుట తదితర కార్యక్రమాలు అలరించాయి. అనంతరం శ్రీ రాధామనరోహర్ దాస్ స్వామీజీ, సీనియర్ సివిల్ జడ్జి తదితరులు రావణ బొమ్మకు నిప్పు పెట్టారు. ఈ కార్యక్రమంలో స్వాగత నిర్మాణ సమితి సభ్యులు కన్నోజు సునీల్, చెలుమల్ల రాజేందర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్, సుంకరి రవీందర్, గంగిశెట్టి శ్రీనివాస్, పెట్టెం రాజు, ఇమ్మడి రమేష్, వాంకుడోతు జ్యోతి, కర్ర రాజేందర్ రెడ్డి, కొత్తపల్లి బాబురావు, కొమరవెల్లి హరినాథ్, గంద్రకోట రవీందర్, సానికొమ్ము వినీత్ రెడ్డి, తోకల నందన్, పెట్టెం రాజేందర్, ఎలగందుల మోహన్, రుద్రోజు ఆనందాచారి, రాము, సిరికొండ వెంకన్న, నల్లా దిలీప్, గౌతం, ఏర్ల వెంకన్న, బానోతు సందీప్, కొండి రవీందర్, చల్లగొండ పద్మాకర్ రెడ్డి, బద్ధం సుదర్శన్ రెడ్డి, నూక శిశ శంకర్, గంద్రత్ శ్రీధర్, సముద్రాల రఘు, సినీ గేయ రచయిత పూర్ణాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు గందె రాజు, దిడ్డి రాజ్ కుమార్, అనుముల సురేష్, కొడిపాక మహేందర్, నూనె శ్రీనాథ్, సిద్ధూ, బాషబోయిన మహేందర్, మేకల సంపత్, ఆర్.శివాజీ, చంటి, ఎ.శ్రీహరి, గణేష్ లాల్, చంద్రారెడ్డి, కారుపోతుల తేజస్విని, గాదం దేవేందర్, గంద్రకోట విష్ణు, తదితరులు పాల్గొన్నారు.









## చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే పండుగ

# దసరా పండుగ





### చిన్న వడ్డపల్లి చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



ఎనుమాముల, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతకంగా జరుపుకునే పండుగ దసరా పండుగ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వడ్డేపల్లి చెరువు సమీపంలో తొలిసారి ఏర్పాటు చేసిన రావణ వధ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరైనారు. దసరా ఉత్సవాలలో భాగంగా భారీ రావణాసురుని ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రాకర్స్ షో ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సాంకేతంగా జరుపుకునే పండుగ దసరా పండుగ అని తెలిపారు. భారతదేశ సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. ఏనుమాముల పరిధిలోని చిన్న వడ్డపల్లి చెరువు సమీపంలో తొలిసారి ఇంత పెద్ద ఎత్తున రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులను, ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించి సన్మానించారు. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక రావణ వధ ఉత్సవం అన్నారు. మన సమాజంలో సత్యం, ధర్మం ఎల్లప్పుడూ నిలుస్తాయనే సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. యువతలో మంచి విలువలు, సాంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం. సాంస్కృతిక విలువలు, భక్తి, ఐకమత్యం కలగలిపే 6:59 ఇఝు, 3/10/2025 గ్చిట్చ్ఛ్జిజూ ౖఛఱటజ్ఞాబ్జిరుఖ ఖిఱుఢ్ఞి: ఉత్సవాలను ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం దసరా కమిటీ కన్వీనర్ తూర్పాటి సారయ్య మాట్లాడుతూ గతంలో డివిజనేతరుల నాయకత్వంలో దసరా ఉత్సవాలు జరగగా బాధపడిన మనమందరం నేడు ఎమ్మెల్యే నాగరాజు 14వ డివిజన్ లోని అన్ని పార్టీల ప్రతినిధుల సహకారంతో దసరా ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, నన్నపనేని నరేందర్, కొండేటి శ్రీధర్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ లలితా యాదవ్ కుమార్, ఎనుమాముల దసరా ఉత్సవ కమిటీ, అఖిలపక్ష నాయకులు సయ్యద్ ఇంతియాజ్, అడప మహేష్ కుమార్, కేతిరి రాజ శేఖర్ రెడ్డి, ఎండి జానీ, నరసింహ, భాస్కర్ స్టాలిన్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం గా ఉండాలి



### ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి

### మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

ములుగు క్రైం, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య): స్థానిక ఎన్నికల పార్టీస్ చేయండి సిద్ధంగా ఉండాలని సీతక్క పిలుపునిచ్చారు. ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతు న్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్య త నాయకులు, కార్యకర్తలదేనన్నారు బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారని, వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారురాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని అని ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. రుణమాఫీని పదేండ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళ వలసిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలి

### సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి


భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 03 మేజర్ న్యూస్: సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో అన్ని గనులు, డిపార్ట్మెంట్ల భవిష్యత్తుపై కార్యాచరణ ప్రణాళికలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనట్లు ఏరియా అధికార ప్రతినిధి మారుతి తెలిపారు. ఈ సందర్భంగా జీఎం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి కంపనీ వ్యాప్తంగ100 మిలియన్ టన్నులు కాగా ,భూపాలపల్లి ఏరియాలో 100 లక్షల టన్నులు సాధించే దిశగా ఏరియాలో సంస్థలో చేపట్టవలసిన కొత్త ఆవిష్కరణలకు తీసుకోవాల్సిన చొరవ, రానున్న ఐదు సంవత్సరాలకు ప్రణాళికలు వ్యూహ రచనలు, నష్టాలు తగ్గించి, బొగ్గు ఉత్పత్తి ,ఉత్పాదకత పెంచే విధానం పై మాట్లాడారు పెండింగ్ పనుల పరిశీలనలు, ఖర్చులు తగ్గించడం, మంచి ప్రణాళికలను అనుసరించడం అన్ని గనుల డిపార్ట్మెంట్ల ఉన్నత అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, ఏజిఎం( సివిల్) రవికుమార్, ఓసి టు పిఓ శ్యాంసుందర్, ఓసి త్రి పివో, బిక్షమయ్య, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్ ఏరియా సేఫ్టీ ఆఫీసర్, జి ఎల్ ప్రసాద్, ఏరియా సర్వే అధికారి పి.రాజేశ్వర్ , సైలెంట్ కుమార్, వివిధ గనుల, డిపార్ట్మెంట్ల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడికి పరామర్శ

టేకుమట్ల అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : తాటి చెట్టు పై నుంచి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న గౌడ సంఘం నాయకులు ప్రమాద బాధితున్ని పరామర్శించారు . భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెంకట్రావు పల్లి ( బి) గ్రామానికి చెందిన నేరెళ్ల తిరుపతి అనే గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిపోయాడు. దీంతో ఆయనకు పక్కటెముకలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కాసగాని బిక్షపతి, నేరెళ్ల కుమారస్వామి కుమార్ లు హాజరై గాయాలైన గీత కార్మికుడు నేరెళ్ల తిరుపతిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో గీత కార్మిక వృత్తిని కొనసాగించడం కష్టం అవుతుందని, ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

## అంగ రంగ వైభవంగా దసరా ఉత్సవాలు



శాయంపేట, అక్టోబర్ 3,మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో గురువారం దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా పూజారి ఆరుట్ల కృష్ణ మా చార్యులు వేదమంత్రాల మద్య నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మత్స్యగిరి స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనము లో గ్రామ పురవీధుల గుండా ఊరేగిస్తూ హరిజనవాడలోని జమ్మి చెట్టు వద్దకు తీసుకొని వెళ్లి జమ్మి చెట్టుకు ప్రదక్షిణలు చేసారు. అనంతరం జమ్మి చెట్టుకు జమ్మి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా జమ్మి ఆకులను, కంకణాలను అర్చకులు భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి,గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి, గట్ల భగవాన్ రెడ్డి, మారపల్లి రవీందర్,పాడి సమ్మిరెడ్డి,వంగల పరమేశ్వర్, రమేష్,సాధు నాగరాజు, బాసాని రాజు, గిద్దమారి సురేష్,ఉప్పు రాజు, మారపల్లి రమేష్ ,బెరుగు రాజు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానేరు వాగులో వ్యక్తి గల్లంతు



టేకుమట్ల అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కలికోట పల్లి శివారు మానేరు వాగులో వ్యక్తి గల్లంతు అయినట్లు టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన అజ్మీర రాజేందర్ (40) అనే వ్యక్తి గురువారం పని నిమిత్తం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి వెళ్తున్న క్రమంలో మానేరు దాటుతూ లోతైన ప్రాంతంలో గల్లంతయి నీటిలో మునిగిపోయాడని అతనితో పాటు ఓడేడుకు వెళుతున్న పంచిక తిరుపతి రాజేందర్ కుటుంబ సభ్యులకు తెలిపాడని , రాజేందర్ కుటుంబ సభ్యుల దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి గల్లంతైన వ్యక్తి కోసం స్థానిక పోలీసు బృందం, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరంగా చేస్తున్నట్లు ఎస్ ఐ దాసరి సుధాకర్ తెలిపారు.

## గాంధీజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి




స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ ఆధ్వర్యంలో స్టేషన్ గణపురం కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు జోలు కుంట శిరీష్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆ మహనీయుని గుప్పేసుకోవడం ప్రతి ఒక్క భారతీయులు బాధ్యత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్జి వెంకన్న జిల్లా కార్యదర్శి పిఎసిఎస్ డైరెక్టర్ చింత ఎల్లయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకటయ్య ఏఎంసీ డైరెక్టర్లు రామ్ రెడ్డి గోలి శ్రీను చిల్పూర్ దేవస్థానం డైరెక్టర్ రాజశేఖర్ స్టేషన్ గణపురం ఎక్స్ సర్పంచ్ నీరటి ప్రభాకర్ నక్క పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దసరా ఉత్సవాలు



వర్ధన్నపేట అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో గురువారం సాయత్రం బొడ్రయి వద్ద దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో వేద పండింతులు కలకోట గోపాలచారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక శ్రీ సీతరామచంద్ర స్వామి ఆలయంలో జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, గ్రామ పెద్దలు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ యూత్ సభ్యులచే రావణ వధ



శాయంపేట, అక్టోబర్ 3,మేజర్ న్యూస్ సూర్య : దసరా ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ ఆర్ యూత్ గెలిచే బీసీ కాలనీ లో ఏర్పాటు చేసిన రావణ వద కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తిలకించారు.ఈ సందర్భంగా ఆకాశం లో మిరు మెట్లు గోలిపే విధంగా పెద్ద ఎత్తున భాణా సంచా కాల్చి ప్రజలకు ఆనందాన్ని కల్పించారు . అనంతరం రావణుని విగ్రహానికి యూత్ సభ్యులు నిప్పు పెట్టి రావణ వద చేసారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతా చెడుపై మంచి, అదరమము పై దర్మం గెలుపకు గుర్తింపు గా దసరా రోజున రావణ వద చేసి ప్రజలు ఆనందంగా పండుగ చేసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఆర్ యూత్ సభ్యులతో పాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## కొయ్యూరు పోలీసు స్టేషన్ లో ఆయుధ పూజ

మల్హర్, అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్ లో గురువారం రోజు విజయదశమి దసరా సందర్భంగా ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ ల ఆధ్వర్యంలో ఆయుధ పూజను నిర్వహించారు. మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ లోని వాహనాలు, బైక్లు, కంప్యూటర్లు, ఆయూ దాలకు, ఇతర వస్తువులను పేద పండితుల మంత్ర ఉచ్చారణతో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందో బస్తు నిర్వహించారు. ఈ విజయ దశమి మండల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయురారోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మసిస్టుల సేవలు సమాజ ఆరోగ్యానికి వెన్నెముక

### జిల్లా ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బెజగం అశోక్



జనగామ టౌన్, అక్టోబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): ఫార్మసిస్టుల సేవలు ఆరోగ్య రంగంలో అత్యంత కీలకమని జనగామ జిల్లా ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బెజగం అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రోగి సరైన సమయంలో, సరైన మోతాదులో ఔషధం తీసుకోవడం ద్వారా మాత్రమే వ్యాధిని నియంత్రించగలమని ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించేది ఫార్మసిస్టే అని అన్నారు. ఫార్మసిస్టులు కేవలం ఔషధాలు ఇచ్చే వారు కాదని, రోగులకు సరైన మార్గదర్శకత్వం అందించి, మందుల వాడకంపై జాగ్రత్తలు చెప్పి, ఔషధాల దుష్ప్రభావాలను నివారించే బాధ్యత కూడా తమదేనని ఆయన వివరించారు. ప్రస్తుతం ఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మా సేవలకు తగిన గుర్తింపు, గౌరవం లభిస్తేనే ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్యసేవలు అందించగలమని అన్నారు. అలాగే ప్రజలు కూడా ఫార్మసిస్టులను కేవలం మెడిసిన్ ఇచ్చే వ్యక్తిగా కాకుండా, ఆరోగ్య సలహాదారులుగా చూడాలని ఆయన పిలుపునిచ్చారు. ఔషధం సరైన విధంగా వినియోగించడం, ఇతర మందులతో కలిపి వాడరాదు అనే జాగ్రత్తలు, జీవనశైలిలో తీసుకోవాల్సిన మార్పులు వంటి అంశాలను ఫార్మసిస్టుల సలహా ద్వారా తెలుసుకోవచ్చని ఆయన గుర్తుచేశారు. జిల్లా ఫార్మసిస్టుల సంఘం ఎల్లప్పుడూ ప్రజల ఆరోగ్య సేవలో అంకితభావంతో ముందుకు సాగుతుంది. అందరూ ఐక్యంగా నిలిచి, సమాజ ఆరోగ్య అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

## జాగృతి పాఠశాలలో ఘనంగా జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చెన్నారావుపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట గ్రామంలోని స్థానిక జాగృతి పాఠశాలలో 1999 – 2000 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణ మరియు అంకితభావం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమ వంతు బాధ్యతగా కృషి చేసినట్లు ఆయన అన్నారు. ప్రణాళికతో కూడిన శ్రమ ఎప్పటికైనా మంచి ఫలితాన్ని తీసుకువస్తుందని ఆయన అన్నారు. జాగృతి పాఠశాలలో చదువుకోవడం గర్వకారణమని, భవిష్యత్తులో సమాజ హితం కోసం సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాసుల రవికుమార్ మరియు బాలకృష్ణ ఉపాధ్యాయులు విజయ్, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, ప్రకాష్, బిక్షపతి, హరిప్రసాద్ మరియు విద్యార్థిని విద్యార్థులు రాజేష్, రవి, అశోక్, కర్ణాకర్, రాధిక, కవిత, కోరె దేవేంద్ర, చెవ్వ దేవేంద్ర, రజిత మరియు భవానిలు పాల్గొన్నారు.

# గాంధీకి ఘన నివాళి



వరంగల్ ,అక్టోబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: మాహత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన గాంధీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టరేట్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





## సైకిల్ ను ఢీ: కొట్టిన ద్విచక్ర వాహనం

### ఒకరి మృతి



చెన్నారావుపేట, అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: ): సైకిల్ ను ద్విచక్ర వాహనం ఢీ: కొట్టడంతో సైకిల్ పై వెళుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారులో ఉప్పరపల్లి కోనాపురం రోడ్డులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... చెన్నారావుపేట గ్రామానికి చెందిన మరాఠీ బీరయ్య (45) అనే వ్యక్తి తన వృత్తిలో భాగంగా గొర్లను మేపి షెడ్డు వద్ద గొర్లను వదిలేసి సాయంత్రం వేళలో సైకిల్ పై తిరిగి చెన్నారావుపేటకు వస్తున్నాడు. అక్కల్ చెడ గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు సైకిల్ ను ఢీ: కొట్టాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

# గాంధీజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హార్,అక్టోబర్03 మేజర్ న్యూస్ సూర్య : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొం డయ్య అన్నారు. గురువారం మండలంలోని పెద్దతుండ్ల గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకొన్నారు.గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రామంలో ఉన్న గాంధీ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య,పెద్దతూండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాళ్ళ రవీందర్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, జక్కుల వెంకటస్వామి, గ్రామ పెద్దలు,లక్ష్మణ్, శ్రీధర్,నాగేశ్వర్ రావు,సురేష్, శ్రీను, అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## ఎస్ఐ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ

చెన్నారావుపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : దుర్గాష్టమి సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని పోలీస్స్టేషనలో గురువారం ఎస్ఐ రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. అర్చకులు బిక్షమ శాస్త్రి, సాయి శాస్త్రి,గణేష్ శాస్త్రి ఆయుధాలను శుభ్రపరిచి అమ్మవారి వద్ద ఉంచి పూజలు చేశారు. కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మఒడికి చేరిన దుర్గా దేవి అమ్మవారు





చెన్నారావుపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో పది రోజులుగా పూ జలందుకున్న అమ్మ వారిని శుక్రవారం వైభవంగా నిమజ్జనం చేశారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని శివాలయంలో దేవినవరాత్రుల సం దర్భంగా దుర్గాదే వి విగ్రహాన్ని ప్రతి ష్ఠించారు. పది రోజులుగా వివిధ రూపాల్లో భక్తులకు దర్శనవమిచ్చారు. బిక్షపతి శాస్త్రి సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రి ఆధ్వర్యంలో ఉదయం పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమానికి పురవీధుల గుండా అమ్మవారిని ఊరే గింపుగా తీసుకెళ్లి నిమజనం చేశా రు. యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. డప్పు చప్పుళ్ళు డీజే పాటలు కోలాహలంగా నిమజ్జన కార్యక్రమానికి తరలించారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎన్నికల సహాయక కేంద్రం ఏర్పాటు

**వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, అక్టోబర్ 03, మే జర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్ని కలను సజావుగా నిర్వహిం చేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశామని, ఏదైనా అసౌకర్యం కలిగితే ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. జిల్లాలో జెడ్పి టిసి, ఎంపిటిసి, సర్పంచ్ లకు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతం చేయడా నికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సంఘం జారీ చేసినటువంటి నియమ నిబంధనలు ఉల్లంఘించిన, అతిక్రమించిన అనగా డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ వంటివి ఎన్నికల ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రం టోల్ ఫ్రీ నంబర్ 18004253424, 9154252936, 0870 2530812 నెంబర్లకు తెలియజేస్తే చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రత్యేక హెల్ప్ డెస్క్ కు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పుష్పలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది 24 గంటలు 3 షిఫ్ట్ లలో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదు, సమస్య ఉన్నట్లయితే పైన తెల్పిన టోల్ ఫ్రీ నంబర్, హెల్ప్ డెస్క్ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఎన్నికలు సజావుగా, నిష్పక్షపా తంగా నిర్వహించుటకు జిల్లా ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

## వైభవోపేతంగా దుర్గామాత శోభాయాత్ర

**పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,**
**వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లు**



హనుమకొండ టౌన్, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేయి స్తంభాల దేవాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత అమ్మవారి శోభాయాత్ర లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కూడ ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలు పాల్గొన్నారు. వేయి స్తంభాల దేవాలయం నుండి డప్పుచప్పులు, చిన్నారుల వేషధారణలతో అమ్మవారి శోభాయాత్ర ప్రారంభమై హనుమకొండ చౌరస్తా మీదుగా పద్మాక్షి గుండం వరకు శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మం గళహారతులతో, విద్యార్థులు కోలాటాలు ఆడుతూ సందడితో భవాని దీక్షపరుల మధ్య అంగరంగ వైభవంగా భక్తుల నడుమ దుర్గాదేవిని పద్మాక్షి గుండం లో ఘనంగా నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రజలు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## చెడు పై మంచి గెలుపుకు ప్రతీక

# దసరా పండుగ

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

పరకాల, అక్టోబర్ 03, మేజర్ న్యూస్: దసరా పండుగ చెడు పై మంచి గెలుపునకు ప్రతీక అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురు వారం పరకాలలో నిర్వహించిన దసరా పండుగ వేడుకల్లో ముఖ్య అతిథులు గా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలు పా





ల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగను ప్రజలు ఐకమ త్యంతో జరుపుకోవడం అనందదాయకమని అన్నారు. సంప్రదాయాలు, సం స్కృతి కొనసాగించడానికి ఇలాంటి పండుగలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. సామరస్యంతో సమాజం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం రిమోట్ కంట్రోల్ తో రావణ వధ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ పరిధిలోని ప్రజలు భారీ సంఖ్యలో హాజరైనారు.





## పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా ఆయుధ పూజ




హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: విజయదశమి పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయుధ





బండాగారం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుర్గామాత కు సిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధాలతో పాటు యం.టి విభాగంలో పూజలు నిర్వహించారు. కార్యాలయ ఆవరణలోని శమీ వృక్షానికి పూజలు చేసి అధికారులకు, సిబ్బంది కి శమీపత్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ఈస్ట్ డీసీపీ అంకిత్ కుమార్, క్రైం డీసీపీ గుణ శేఖర్ అదనపు డీసీపీలు రవి ,సురేష్ కుమార్,శ్రీనివాస్, ఏ. ఎస్పీ శుభం, ఏసీపీలు నాగయ్య, మధుసూదన్, అనంతయ్య, సురేంద్ర,, ఆర్. ఐలు స్వర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, ఆర్. ఎస్. ఐ లతో తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ షిర్డి సాయి దేవాలయంలో బాబా కు ప్రత్యేక పూజలు



## జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించిన గందె రవి దంపతులు

పరకాల, అక్టోబర్ 03, పరకాల పట్టణంలోని శ్రీ షిర్డి సాయి దేవాలయంలో





దసరా సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబాకు ఉదయం, మధ్యాహ్నం , రాత్రి ప్రత్యేక హారతులు ఇచ్చారు. ప్రత్యేక భజనలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో దసరా ను పురస్కరించుకొని శ్రీ షిర్డి సాయి సత్సంగ్ సభ్యులు గందె రవి, రజిత లు జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మిని ఒకరికొకరు ఇచ్చికొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి భూమి పూజ

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిసారించాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

చిట్యాల, అక్టోబర్,3 మేజర్ న్యూస్: మండలంలోని నైన్ పాక గ్రామంలో గురువారం విజయదశమి సందర్భంగా సువెన్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట దిగుబడి మొదలైన ఫ్యాక్టరీ నిర్మాణం లేక





పండిన పంట ఎక్కడికి ఎగుమతి చేయాలి అని రైతులు ఆలోచనలో నేపథ్యంలో మండలంలోని నైన్ పాకలో ఫ్యాక్టరీ నిర్మాణానికి భూమి పూజ చేయడం హర్షనీయమన్నారు. వచ్చే దసరా వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. రైతులు మిర్చి, పత్తి, వరి పంటలకు ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఫ్యాక్టరీ డైరెక్టర్ గండ్ర గౌతమ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గౌర్రె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ భవానీ మాత శోభాయాత్ర

పరకాల, అక్టోబర్ 3, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణంలో శుక్రవారం రోజున దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ భవాని మాత శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవాలయ పూజారి కోమాళ్ళపల్లి నాగభూషణశర్మ వేదపండితులు సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. 11 రోజులుగా అమ్మవారు విశేష పూజలు అందుకున్నారు. అనంతరం శ్రీ భవాని మాత శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో భవాని దీక్షా దారులు, ఆలయ చైర్మన్ రాజేశ్వరరావు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వ్యక్తులు అరెస్ట్

కన్నాయిగూడెం, అక్టోబర్ 03(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లక్ష్మిపురం గ్రామంలో పేకాట ఆడుతున్న 5గురు వ్యక్తులను అరెస్ట్ చేసి, కేసులు నమోదు చేసినట్లు కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం లక్ష్మిపురం గ్రామానికి చెందిన ఎస్కే రషీద్, అంబర్కాని చందు, ఓదెం పుల్లయ్య, అరక లక్ష్మయ్య లు పేకాట ఆడుతున్నట్లు తమకు నమ్మదగిన సమాచారం రావడంతో దాడులు చేసి అరెస్ట్ చేసి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సంఘటన స్థలంలో 3100 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## మల్హార్ లో ఘనంగా దసరా వేడుకలు

### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయా పార్టీల నాయకులు



మల్హార్, అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : విజయదశమి దసరా సందర్భంగా మండల వ్యాప్తంగా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చెడుపై మంచి విజయం సాధించటమే విజయదశమిగా హిందువులకు అతి ముఖ్య మైన పండుగ దసరా. గురువారం రోజున మండల వ్యాప్తంగా దసరా పండుగను ఆయా గ్రామాల్లో ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య,పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఐత కోమల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ పాడి పంటలతో ఆయురారోగ్యంగా అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జనం



## మహిళల కోలాటాలతో కోలాహలం

చిట్యాల, అక్టోబర్ 3 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత ప్రతిమ లను శుక్రవారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేశారు. తొమ్మిది రోజుల పాటు వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ పూజలు అందుకున్న దుర్గామాతను ఆయా నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో రెండు చోట్ల తిరుమలాపూర్ జూకర్, చల్లగరిగ, గోపాలపూర్, ఒడితల, జడల్ పేట తదితర గ్రామాలలో వాహనాలలో దుర్గామాత ప్రతిమలను ఏర్పాటు చేసి





శోభాయాత్ర నిర్వహించారు. మండలంలోని నైన్ పాకలో పెద్ద ఎత్తున మహిళలు శోభాయాత్రలో పాల్గొని కోలాటాలు, నృత్యాలతో ఆలరించారు. దుర్గామాత శోభా యాత్ర సందర్భంగా మహిళలు ప్రజలు మంగళ హారతులు, టెంకాయ కొట్టి మొక్కలను చెల్లించుకున్నారు. అనంతరం నిర్వాహకులు సమీపంలో చెరువులలో దుర్గామాత ప్రతిమలను నిమజ్జనం చేశారు.

# ఏఎమ్మార్ లో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



## ప్రత్యేక పూజలు నిర్వహించిన సిఅండ్ ఎండి మహేశ్వర్ రెడ్డీ

మల్హార్, అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసిపి మైన్ దేవాలయ ప్రాంగణంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం పదకొండో రోజున అమ్మవారు శ్రీ నవదుర్గ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 6గంటల నుండే మూలవిరాట్టుకు ఏఎమ్మార్ కంపెనీ సిఅండ్ ఎండి మహేశ్వర్ రెడ్డీ భవాని దీక్ష చేపట్టి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏఎమ్మార్ ప్రాజెక్ట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరిగాయి. నవదుర్గ దేవి కి విశేష పంచామృత అభిషేకము, హోమాలు, కుంకుమార్చన, నవదుర్గ దేవి సహస్రనామ అర్చనలు, షమీ పూజ, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, నవదుర్గ దేవి నగర ఊరేగింపును బాజా భజంత్రీలతో,భజన కీర్తనలతో కన్నుల పండుగగా వైభవంగా ఊరేగింపును ఓసిపి కార్మికులు ఆనందోత్సవాల నడుమ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ సినియర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ అధికారి సురేష్ బాబు, కార్మికులు భవాని దీక్ష పరులు పాల్గోన్నారు.



# స్వగ్రామంలో దసరా వేడుకల్లో మంత్రి సీతక్క



ములుగు రూరల్, అక్టోబర్ 3, (మేజర్ న్యూస్ సూర్య) : మండలం జగ్గన్నపేటలో దసరా పండుగ సందడి మరింత ఉత్సాహంగా సాగింది. రాష్ట్ర మంత్రి సీతక్క తన స్వగ్రామమైన జగ్గన్నపేట గ్రామానికి చేరుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామస్తుల మధ్య దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్ననాటి మిత్రులను, పరిచయస్తులను కలుసుకుని ఆత్మీయంగా పలకరించారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గ్రామంలో తన బాల్య కాలం గడిపిన ప్రదేశాలను తలచుకున్నారు. గ్రామ వీధుల్లో ఊరంతా కలియ తిరుగుతూ ప్రజలతో కలసి మాట్లాడారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వృద్ధులు, మహిళలు, యువతతో మమేకమై పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు సీతక్కను సత్కరించి, తమ సమస్యలను తెలియజేశారు. ప్రతి ఒక్కరితో సన్నిహితంగా మెలిగి సీతక్క అందరినీ ఆప్యాయంగా పలకరించడం చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. దసరా పండుగను అందరితో కలిసి జరుపుకోవడం తనకు అపూర్వమైన అనుభూతి అని మంత్రి సీతక్క అన్నారు. పండుగలు సామాజిక ఐక్యతకు ప్రతీకలని, ఇలాంటి సందర్భాల్లో అందరం ఒక్కటిగా కలవడం ఎంతో ఆనందదాయకమని ఆమె పేర్కొన్నారు.

## పోలీస్ బందోబస్తుల మధ్య ముగిసిన దసరా ఉత్సవాలు

## పసర ఎస్ఐ అచ్చ కమలాకర్



గోవిందరావుపేట, అక్టోబర్ 3 (మేజర్ న్యూస్ సూర్య): గోవింద రావుపేట మండలంలోని అన్ని గ్రామాలలో దసరా ఉత్సవాలు భారీ బందోబస్తు నడుమ ప్రశాంతంగా జరిగినాయని పసర ఎస్సై అచ్చ కమలాకర్ అన్నారు. ఆయన విలేఖరులతో మా ట్లాడుతూ గురువారం దసరా పండుగ రావడం, గాంధీ జయంతి రెండు ఒకేరోజు రావడం వలన మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగానే భారీ బందోబస్తు ఏర్పరిచినామని, మద్యం దుకాణాలు, మాంసం దుకాణాలు ముందస్తుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి బందు చేపించినామని అన్నారు. దసరా పండుగ నాడు రూల్స్ ఉల్లంఘించి బెల్ట్ షాప్ లు నిర్వహించిన నలుగురిపై కేసులు పెట్టినామని, పసరా లోని రావణాసుర వద దగ్గర తాగి వచ్చిన కొంతమంది ఆకతాయిలు విధుల్లో ఉన్నటువంటి పోలీస్ సిబ్బందికి ఆటంకం కలిగిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించినటువంటి మద్యం మత్తులో ఉన్న ఐదుగురు వ్యక్తుల మీద కేసులు పెట్టామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరు కూడా ఇలా గొడవలు చేస్తూ కేసుల పాలు కావద్దని, పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

# పోయిరా దుర్గమ్మ... పోయిరావమ్మ...

ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నేత్రపర్వంగా కొనసాగిన దుర్గామాత ఊరేగింపు

మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు

ఆకట్టుకున్న శివ సత్తుల విన్యాసాలు

గణప సముద్రంలో అమ్మవారి నిమజ్జనోత్సవం

ఘనంగా కార్యక్రమాలు నిర్వహించిన ఉత్సవ కమిటీ

ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





గణపురం, రూరల్ అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం దుర్గామాత ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పురవీధుల గుండా అమ్మవారి ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో దుర్గామాతకు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చుతూ భక్తి గీతాల మధ్య ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపులో శివసత్తుల వేషధారణలో గౌరీ సురేఖ, సుమ ,రేణు, లల్లి, రేన్విత ల విన్యాసాలు భక్తులను అలరించాయి చివరి రోజు పూజా కార్యక్రమాలను సాయిబాబా దేవాలయ అర్చకులు వినయ్ నిర్వహించారు. ఊరేగింపు అనంతరం గణప సముద్రం సరస్సులో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పోయిరా దుర్గమ్మ పోయిరా అంటూ వీడ్కోలు పలికి నిమజ్జనం చేశారు.





## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి దంపతులు

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 3మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధిగాం చిన రామప్ప దేవాలయాన్ని ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి,ఆయన సతీమణి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయితోపాటు కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. యు నెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆలయ శిల్పకళను,చారిత్రక ప్రాధా న్యతను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆలయ పూజారులు వారిని స్వాగతించి ఆశీర్వచనం అందించారు.ఈ సందర్శన ద్వారా ప్రాంతీయ చారిత్రక, సాంస్కృతిక సంపదపై దృష్టి మరింత పెరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు,ములుగు సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ వేణు గోపాల్,వెంకటాపూర్ మండల ఏఈ





రమేష్,సబ్ ఇంజనీర్ సాంబరాజు, లైన్ మెన్ సురేష్,కృష్ణాకర్,ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గామాత నిమజ్జనోత్సవం

### భక్తుల కోలాటాల పాటలతో మారుమరోగిన పల్లెలు

### పోలీసుల భారీ బందోబస్తు

ములుగు సూర్యప్రతినిధి అక్టోబర్ 3 (మేజర్ న్యూస్): తొమ్మిది రోజులపాటు భక్తులచే విశేష పూజలను అందుకున్న దుర్గామాత నిమజ్జనోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాటాలు, బతుకమ్మ





ఆటపాటల మధ్య భక్తిశ్రద్ధలతో భక్తులు కోలాటాలతో ఊరేగింపుగా అమ్మవారిని నిమజ్జోత్సవానికి తరలించారు. నిమజ్జనంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఊరేగింపుగా వచ్చిన దుర్గామాత విగ్రహాల గల వాహనాలకు నీళ్లను అరపోసి భక్తులు ప్రసాదాలు స్వీకరించారు. అత్యంత వైభవంగా దుర్గామాత నిమజ్జోత్సవం జరిగేందుకు గ్రామాల్లోని ఉత్సవ కమిటీ ఆలయ కమిటీ యూత్ సభ్యులు ముందుకు వచ్చారు. మండలంలోని చల్వాయి గ్రామంలో సుమారు 500 మంది భక్తులు ఏకరూప దుస్తులతో చేసిన కోలాటాలు అందర్నీ ఆకర్షించాయి. అమ్మవారి దుర్గామాత నిమజ్జోత్సవం ప్రశాంతంగా ముగిసింది.





# సినీ రంగంలో నందకిషోర్ మరింత రాణించాలి

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్

### కుబేర సినిమా అమ్మ పాట

### రచయిత నందకిషోర్ కు ఘన సన్మానం

గణపురం,రూరల్ అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య: యువ సినీ గీత రచయిత తాళ్ల పల్లి నందకిషోర్ గౌడ్ సినిమా రంగంలో మరింత రాణించాలని భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రేపాక రాజేందర్ అన్నారు. కుబేర సినిమా పచ్చ పచ్చని చేలల్లో పూసేటి పువ్వుల తావుల్లో , అనే పాటతో పాట నాది, నాది నాది అనె మరొక రాసిన నందకిషోర్ గౌడ్ ను శుక్రవారం గణపురం మండల కేంద్రంలోని అతని నివాసంలో పాటల రచయిత, సింగర్





బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుబేర సినిమాలో రెండు పాటలు రాసిన నందకిషోర్ గౌడ్ కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని అతను గణపురం వాసి కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. నందకిషోర్ రాసిన అమ్మ పాట కుబేర సినిమాకు హైలైట్ గా నిలిచిందన్నారు. రాబోయే రోజుల్లో సినిమా రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నందకిషోర్ తోపాటు వారి తల్లిదండ్రులైన తాళ్లపల్లి సదానందం గౌడ్ విజయ దంపతులను శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్నేని ఉపేందర్ రావు, బోనాల రాజమౌళి, బొల్లం జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లిలో రావణ దహనం

## - చెడు పై మంచి సాధించిన విజయమే దసరా
## - ఎస్సై పిల్లల రాజు



దంతాలపల్లి,అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో విజయదశమి పండుగ సందర్భంగా గురువారం నిర్వహించిన రావణ దహనం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై పిల్లల రాజు హాజరయ్యారు.రావణుడి భారీ ప్రతిమను దహనం చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా విజయానికి చిహ్నంగా జరుపుకుంటారని తెలిపారు.దసరా అనేది కేవలం పండుగ మాత్రమే కాదు,ఇది చెడు పై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేసే గొప్ప ఘట్టం.రావణ సంహారం ద్వారా దుష్టశక్తులపై ధర్మం గెలిచిన పవిత్ర సందర్భం ఇది అని అన్నారు.ప్రజలందరూ ఈ పండుగ స్ఫూర్తిని కొనసాగించాలని, తమ జీవితాల్లో ఉన్న చెడును, ప్రతికూలతలను జయించి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.







## ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

### - భారత జాతిని ఏకతాటిపై నడిపించిన వ్యక్తి గాంధీ
### - ఎంపీఓ అఫ్సర్ పాషా



దంతాలపల్లి,అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం దేశ స్వాతంత్ర్యం కోసం ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలను ఎంపీఓ అప్సర్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలని,అప్పుడే మనం కలలు కన్న నవభారత నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని మహిళ మృతి



మరిపెడ,అక్టోబర్ 03,మేజర్ న్యూస్(సూర్య): కారును ఢీకొని మహిళ మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని దారావత్ తండా వద్ద 365 జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న గూడూరు మండలం బావోజీ తండా కు చెందిన బానోత్ బుల్లి (45) మహిళ మరిపెడ మండలం దారావత్ తండా చుట్టాల ఇంటికి పండుగకి వచ్చింది. కాగా రాత్రి రోడ్డుపై నడుస్తుండగా కారు వేగంగా ఢీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బుల్లిని కుటుంబ సభ్యులు ఖమ్మం ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏడునుత్తులలో రావణ దహనం

### -చెడు పై మంచి సాధించిన విజయమే దసరా



కొడకండ్ల,అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలంలోని ఏడునుత్తుల గ్రామంలో విజయదశమి పండుగ సందర్భంగా గురువారం నిర్వహించిన రావణ దహనం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక దుర్గామాత ఉత్సవాల కమిటీ సభ్యులు హాజరయ్యారు.రావణుడి భారీ ప్రతిమను దహనం చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా విజయానికి చిహ్నంగా జరుపుకుంటారని తెలిపారు.దసరా అనేది కేవలం పండుగ మాత్రమే కాదు,ఇది చెడు పై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేసే గొప్ప ఘట్టం.రావణ సంహారం ద్వారా దుష్టశక్తులపై ధర్మం గెలిచిన పవిత్ర సందర్భం ఇది అని అన్నారు.ప్రజలందరూ ఈ పండుగ స్ఫూర్తిని కొనసాగించాలని, తమ జీవితాల్లో ఉన్న చెడును, ప్రతికూలతలను జయించి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ కుటుంబానికి చేయూత



ఇనుగుర్తి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన మలిశెట్టి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా అనాధలుగా మారిన వారి మనవళ్లు మలిశెట్టి యాకన్న, శ్రీనివాస్ లను కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్ మరియు జాటోత్ హరిచంద్ వారి కుటుంబాన్ని పరామర్శించి లయన్స్ క్లబ్ తరపున 5016/-రూపాల నగదును అందించారు. అదేవిధంగా జాటోత్ హరిచంద్ 50 కేజీల సన్న బియ్యాన్ని అందజేశారు.ఉత్తెపు శ్రీను మరో 25 కేజీల సన్న బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మామిడి శోభన్, బానోత్ రామన్న, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మామిడి భద్రయ్య, మంగ్య నాయక్, మలిశెట్టి రవి, కాంగ్రెస్ నాయకులు మలిశెట్టి శ్యామ్, బొ్రర శ్రీనివాస్ మార్క యాకన్న, కొంతం వెంకన్న, రవి నాయక్, మామిడి సోమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన ఎర్రబెల్లి



కొడకండ్ల,అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ అసత్యప్రచారాలతో అధికారం లోకి వచ్చి 22 నెలలు అయినా ఇచ్చినహామీలునెరవేర్చకపోవటంతో గురువారం ప్రజలకి కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎలక్షన్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డు చూపించి ఈ హామీలు ఏమయ్యాయి అని నిలదీయాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా కొడకండ్ల మండలంలోని ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలు





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 03మేజర్ న్యూస్): జనగాం పట్టణంలోని గుండ్లగడ్డ కిష్టభావి 28 వవార్డ్ లో గల శ్రీ లక్ష్మీగణపతి ఆలయం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. భాగంగా గత 11 సంవత్సరాలుగా శ్రీ దుర్గా మాత అమ్మవారిని నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నారు. మరియు ప్రతిరోజు ధూప, దీప నైవేద్యాలతో అన్నప్రసాద కార్యక్రమాలతో ప్రతిరోజు ఎంతో సందడిగా ఉంటుంది. ఈరోజు విజయదశమి సందర్భంగా శ్రీ దుర్గామాత వారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో కొలువై ఉన్నందున ఈరోజు శ్రీకృష్ణమాచార్యుల గారి ఆధ్వర్యంలో నవరాత్రుల పూజలు ఘనంగా జరుపుకున్నారు. ఇక్కడ కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలిచ్చే తల్లి శ్రీ దుర్గమ్మ తల్లి అని భక్తుల అపార నమ్మకం. అందువల్ల ఇక్కడ ప్రతి సంవత్సరం భక్తుల రద్దీ పెరుగుతూ వస్తుంది. కోరిన కోరికలు తీరిన వారు మరో సంవత్సరం వచ్చి వారి మొక్కలు చెల్లించుకొని అన్న,ప్రసాదాలు తీసుకొని వెళ్తున్నారు.సందర్భంగా విజయదశమి రోజున అమ్మవారికి ప్రత్యేక పూజల్లో వార్డ్ ప్రముఖులు,ప్రజలు, యువతి,యువకులు ఆసక్తిగా పాల్గొన్నారు.

# సామాజిక పోరాటాల రథసారధి

# కెవిపిఎస్ 28 వసంతాల వేడుకలు

### - కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు కురంది సురేష్





నర్సింహులపేట అక్టోబర్ 3 సూర్య మేజర్ న్యూస్. మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్లో కురంది సురేష్ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో కూడిన సంఘం యొక్క జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ మందుల యాకుబ్ లు మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో గత 27 ఏళ్లలో ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక విజయాలను సాధించిందని ప్రధానంగా జస్టీస్ పున్నయ్య కమీషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, శ్మశాన వాటికల కొరకు 1235 జీవో, ఉచిత విద్యుత్ కోసం 382 జీవోలను సాధించడమే కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బంది అమలు కొరకు అనేక పోరాటాలు నిర్వహించి దళితులకు భరోసా కలిగించిందని వారు వివరించారు. దేశంలో మనుస్మృతి పేరుతో వివక్ష దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నారని వీటిని అరికట్టాల్సిన పాలకులు దాడులు చేసేవారికి సహకరించడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ కిషన్ నకిరేకంటి స్వామి రమేష్ రాజు నరేష్ వీరన్న వెంకన్న పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి సాధించాలంటే బిజెపికే పట్టం కట్టాలి

### - నిధులు ఇచ్చేది కేంద్రంలో బిజెపి పార్టీ
### - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ 3. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ పోటీలో ముందు వరుసలో ఉంటుందని బిజెపి పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వంలో సంక్షేమ పథకాలను ఆదరించి బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా ప్రభారి యాప సీతయ్య అన్నారు. మండలంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ పల్లె పల్లెకు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఓటర్లు ఆత్రుత పడుతున్నారని,స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని ఆదరించి బిజెపి అభ్యర్థులను గెలిపిస్తారని, ధీమా వ్యక్తం చేశారు. భారతదేశంలో ఉజ్వల గ్యాస్ పంపిణీ,ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం,ముద్ర లోన్లు అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మండలంలో 12 ఎంపీటీసీలు,ఒక జడ్పిటిసి,29 గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, ఇతర వార్డు మెంబర్లను బిజెపి పార్టీ నుండి అభ్యర్థులు పోటీలో పాల్గొంటారని ప్రజల ఆదరించి,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా గ్రామస్థాయిలో అందరూ నడుము కట్టి దేశ సమైక్యత కోసం నడుం బిగించవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర నిధులు ఒక పైసా కూడా నిధులు విడుదల చేయదని గుర్తు చేశారు. రాష్టానికి నిధులు ఇచ్చే పార్టీని ఆదరిం చాలని మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,నాగరాజు,ఊకె రాంమూర్తి, కోశాధికారి క్రాంతి కుమార్,రాసాల నరేష్, వన్నం రామారావు,రేఖ ఉప్పలయ్య, కురియాల చంద్రయ్య,అడపు జై,నరేష్, దిడ్డి వీరబాబు, జెర్రిపోతుల శ్రీనివాస్,గాంధీ,పాల్గొన్నారు.



## దుర్గమ్మ సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం



ఇనుగుర్తి, అక్టోబర్ 03,మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో చాపల ఉమా శ్రీనివాస్ వారి ఆర్థిక సహకారంతో మరియు ఇతర సామాగ్రి దాత వద్దిరాజు సోదరుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వజినపెల్లి శ్రీధర్, వద్దిరాజు లక్ష్మీనారాయణ,వెంకటేశ్వర్లు, ఉమ, దీకొండ వెంకన్న లు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

### - భారత జాతిని ఏకతాటిపై నడిపించిన వ్యక్తి గాంధీ
### - మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్



కొడకండ్ల,అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం దేశ స్వాతంత్ర్యం కోసం ముందుండి దేశాన్ని నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలను సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతిని ఏకతాటిపై నడిపించి బ్రిటీష్ సామ్రాజ్యంపై శాంతి అహింసలతో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహాత్ముడు చూపిన బాట, ఆయన ఆచరించిన విలువలు యువతరానికి ఆదర్శం కావాలని,అప్పుడే మనం కలలు కన్న నవభారత నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

### - దుర్గామాత విగ్రహం ముందు మహిళల కోలాటం



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,అక్టోబర్ 3.బయ్యారం మండల కేంద్రంలోనీ, కోదండరామ దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు శుక్రవారం సంప్రదాయంగా బద్దంగా గంగా ఒడికి సాగనంపారు. మండల కేంద్రంలో నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకులు ఆటపాటలు,కోలాటాలతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి,సెక్రటరీ వెంకటేశ్వరావు,మల్లయ్య, ఆలయ ఇంచార్జ్ పేద్దినేని వెంకటేశ్వరావు,వైఎస్ రెడ్డి,తిరుపతి రావు, మాధవరావు,రాజగోపాల్‌రెడ్డి,గోపి, దినేష్, వెంకట నారాయణ, పాల్గొన్నారు.

# దంతాలపల్లి మండలంలో టికెట్ రేసు షురూ



### - బరిలో నిలిచేందుకు ఆశావాహుల విశ్వ ప్రయత్నాలు



దంతాలపల్లి అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూలు విడుదలతో గ్రామాల్లో ఒకసారిగా సందడి నెలకొంది. రిజర్వేషన్లు ఖరారు కాగా, గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చేందుకు పార్టీల నేతలు అన్వేషిస్తున్నారు. ఆశావాహుల నుండి దరఖాస్తులను స్వీకరించి సర్వే చేసి, సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల అభ్యర్థులను జల్లెడ పట్టే పనిలో నిమగ్నమయ్యారు. దానిలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంలోని బాలాజీ పంక్షన్ హాల్లో శుక్రవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ అధ్యక్షతన గ్రామ పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి 18 గ్రామాలకు సంబంధించిన సర్పంచ్,ఎంపీటీసీలతో పాటు జెడ్పిటిసి బరిలో నిలిచే ఆశవాహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.కాంగ్రెస్ నాయకుల్లో టికెట్ కోసం పోటీ భారీగా పెరిగింది. మండలంలో సర్పంచి నుంచి జెడ్పిటిసి వరకు పోటీ చేసేందుకు మొదటి నుంచి పార్టీలో ఉన్న నాయకులతో పాటు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సమయంలో చేరిన నాయకులు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న నాయకులు తమకు ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. అధికారం లేని సమయంలో పార్టీ కోసం అన్ని త్యాగాలు చేసిన తమను గుర్తించాలని వారు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుండి చేరిన నాయకులు తమకు అవకాశం ఇవ్వాలంటున్నారు.గ్రామ స్థాయిలో మాత్రం అధికార పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఎక్కువ సంఖ్యలో నాయకులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీల పరిధిలో 5 నుంచి 10 మంది వరకు పోటీ పడుతుండగా ఎంపిటిసిల కోసం అదే రీతిలో పోటీ ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం వల్ల ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు ఎక్కువ మంది నాయకులు ఆసక్తి చూపుతున్నారు. పదేళ్ల పాటు మండలంలో మెజార్టీ పదవుల్లో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.గ్రామ పంచాయతీల నుండి జిల్లా పరిషత్తుల వరకు వారే ఎన్నికయ్యారు. పదేళ్లపాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలు ఈ దఫా గ్రామ పంచాయతీల నుండి జడ్పిటిసి వరకు అన్ని సీట్లలో పాగా వేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రచారాస్త్రాలుగా చేసుకొని విజయ ఢంకా మోగించే విధంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది.



# నేటి యువత క్రమశిక్షణతో మెలుగుతూ సన్మార్గంలో నడవాలి

- చెడును జయించి మంచిని పంచాలి
- చెడుపై మంచి గెలుపే విజయదశమి
- క్రమశిక్షణతోనే మనిషిలోని చెడు దూరం
- యువత సన్మార్గంలో నడవాలి
- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్

మరిపెడ,అక్టోబర్ 03,మేజర్ న్యూస్(సూర్య): దసరా అంటే చెడుపై మంచి విజయం సాధించిన రోజు అని, కలియుగంలో ప్రతి మనిషిలోనూ మంచి చెడు ఉంటాయని చెడును జయించి మంచిని పంచాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ అన్నారు. నేటి యువత క్రమశిక్షణతో మెలుగుతూ సన్మార్గంలో నడిచి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు.గురువారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించి రవణదహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. తొలుత ముందుగా దుర్గామాత, జమ్మి చెట్లకు ప్రత్యేక పూజలు చేసి,దసరా పర్వదినం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.తర్వాత సభను ఉద్దేశించి మాట్లాడుతూ, “దసరా పండుగ శుభం పైచేయి సాధించే సంకేతంమని, రామాయణంలో శ్రీరాముడు రాక్షసరాజు రావణుడిని సంహరించి ధర్మం గెలుపొందిన రోజు అన్నారు. మనమందరం చెడును వదిలి మంచి మార్గంలో నడవాలని, సమాజంలో సత్యం,ధర్మం, న్యాయం స్థిరపడేలా కృషి చేయాలని ఈ పండుగ మనకు సందేశం ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమం చివరగా రవణదహనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు నూకల అభినవరెడ్డి, పట్టణా ధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,నాయకులు కాలం రవీందర్ రెడ్డి, విసారపు శ్రీపాల్ రెడ్డి, గుండగాని వెంకన్న, కొంపెల్లి సురేందర్ రెడ్డి,రవికాంత్, బిక్షపతి, రాజమాత మధు, సతీష్, దుర్గామాత కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మనుస్మృతి పేరుతో జరుగుతున్న దాడులను ప్రతిఘటించాలి

- సామాజిక పోరాటాల రథసారథి కెవిపిఎస్
- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య
- అబ్బాయి పాలెం లో 28వ ఆవిర్భావ వేడుకలు



మరిపెడ,అక్టోబర్ 03,మేజర్ న్యూస్(సూర్య): దేశంలో మనుస్మృతి పేరుతో వివక్ష దాడులు,హత్యలు, అత్యాచారాలు దౌర్జన్యాలు కొనసాగిస్తున్నారని వీటిని అరికట్టాల్సిన పాలకులు ప్రేరేపన చేస్తున్నారని వాటిని ప్రతిఘటించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం అబ్బాయిపాలెం దళిత కాలనీలో ఆత్మగౌరం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలతో కూడిన సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో గత 27 ఏళ్లలో ఎన్నో పోరాటాలు నిర్వహించి అనేక విజయాలను సాధించిందని ప్రధానంగా జస్టిస్ పున్నయ్య కమీషన్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, శ్మశాన వాటికల కొరకు 1235 జీవో,ఉచిత విద్యుత్ కోసం 382 జీవోలను సాధించడమే కాకుండా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బంది అమలు కొరకు అనేక పోరాటాలు నిర్వహించి దళితులకు భరోసా కలిగించిందని వారు వివరించారు.దేశంలో మనుస్మృతి పేరుతో వివక్ష దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నారని వీటిని అరికట్టాల్సిన పాలకులు దాడులు చేసేవారికి సహకరించడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎర్ర వెంకన్న, కెవిపిఎస్ నాయకులు చింత వెంకటేష్, జినక ఉదయ్,ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి జినక రామ్మూర్తి, ప్రజా సంఘాల నాయకులు యాకన్న, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

- ఆత్మకూరులో ఘనంగా దేవినవరాత్రి ఉత్సవాలకు సమాప్తి



ఆత్మకూరు, అక్టోబరు 03, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండల కేంద్రంలోని పోచమ్మ సెంటర్లో శ్రీ వేణు గోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గా నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా ముగిశాయి. చివరి రోజు



నిర్వహించిన దుర్గామాత శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.పాల్గొన్న మహిళలు కోలాటాలు, నృత్యాలతో అమ్మవారి మహిమను కీర్తిస్తూ శోభాయాత్రను మరింత ఆద్యాత్మికంగా తీర్చిదిద్దారు. భారీగా తరలివచ్చిన భక్తులు హారతులు సమర్పిస్తూ, అమ్మవారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భజన మండలి ప్రతినిధులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాం. సంస్కృతి, సంప్రదాయాలను కొత్త తరం యువతకు చేరవేయడం మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మండలంలో ఉత్సాహాన్నిచ్చిన ప్రముఖ ఆధ్యాత్మిక శోభాయాత్రగా నిలిచింది.

# ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన ఘనత భారత్‌దే




## - ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యవాహ కాచం రమేష్

ఆత్మకూరు అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన ఘనత భారత్ దే నని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సరస్వతి సంస్కార కేంద్రంలో గురువారం ఆత్మకూరు ఉప మండల విజయదశమి ఉత్సవం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కాచం రమేష్ మాట్లాడుతూ డాక్టర్ హెడ్గేవార్ శతాబ్దం క్రితం మహారాష్ట్రలోని నాగపూర్ లో స్థాపించిన ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. హిందూ సంఘటితం కోసం ఏర్పడ్డ సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశభక్తి కలిగి ఉండి ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి సేవ చేసే తత్వాన్ని కలిగి ఉంటారని అన్నారు. కుల మతాలకు అతీతంగా నేడు ఆర్ఎస్ఎస్ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది శాఖలు ఏర్పడి పనిచేస్తుందని అన్నారు. దేశంలో సంభవించిన అనేక ప్రమాదకరమైన సంఘటనల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సేవలు అందించాలని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పంచ పరివర్తన సూత్రాలను పాటించాలని కోరారు. ప్రతి ఆర్ఎస్ఎస్ కార్యకర్త సామాజిక సమరసత కలిగి ఉండాలని, స్వదేశీ సూత్రాన్ని పాటించాలని, చట్టబద్ధమైన పౌర విధులను పాటించాలని, భారత కుటుంబ విలువలను కాపాడుతూ పెంపొందించాలని అలాగే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యసాధనకు కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతిని పరిరక్షిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉందని ఈ సంస్కృతి పాశ్చాత్య దేశాలలో కనిపించదని అన్నారు. భారత్ విశ్వగురు సాధనలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త ఉప్పుల రవికుమార్, ఖండ కార్యవాహ కందగట్ల విజయకుమార్, జిల్లా సహకార్యవాహ ఉప్పు నూతుల శంకర్, జిల్లా సంపర్క ప్రముఖ్ ఆర్ ఎల్ కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అక్కంపేట గ్రామంలో జరిగిన ఉప మండల విజయదశమి ఉత్సవంలో జిల్లా ప్రచార కడమంచి విఘ్నేష్, డాక్టర్ వాసరి నవీన్ కుమార్, జిల్లా ప్రచార ప్రముఖ్ ఇందూరి అంశాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఇనుగుర్తి మొదటి ఎస్ఐగా కరుణాకర్



ఇనుగుర్తి, అక్టోబర్ 03, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 27న జీవో విడుదల చేయగా సెప్టెంబర్ 28 తారీఖున నూతన పోలీస్ స్టేషన్ ను ఓ అద్దె భవనంలో ప్రారంభించారు. అదే రోజు ఇనుగుర్తి మొదటి ఎస్ఐగా గంగారపు కరుణాకర్ విధుల్లో చేరారు. గురువారం విజయదశమి సందర్భంగా నూతన పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# కనుల పండుగగా దుర్గామాత శోభాయాత్ర

## - దుర్గామాత విగ్రహం ముందు మహిళల కోలాటం





నర్సింహులపేట అక్టోబర్ 3 సూర్య మేజర్ న్యూస్. కనుల పండుగగా దుర్గామాత శోభయాత్ర. శుక్రవారం మండలంలోని బోజ్జన్నపేట గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11 రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు సంప్రదాయ బద్దంగా డీజే పాటలతో మహిళలు భక్తులు గ్రామ ప్రజలు నృత్యాలు చేస్తూ గంగా ఒడికి సాగనంపారు. శోభయాత్రలో ప్రత్యేక డీజే పాటలు,యువతీ యువకులు ఆటపాటలు,కోలాటాలతో దైవభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి తాటిపాముల వెంకటేశ్వర శర్మ మాల ధరించిన దుర్గాదేవి భక్తులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో ఘనంగా ఆయుధ పూజ




## - గ్రామ, మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ శ్రావణ్ కుమార్

లింగాలఘనపూర్ అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : విజయదశమిని పురస్కరించుకొని గురువారం లింగాలఘనపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ఆయుధ పూజలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆయుధాల కు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్‌శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజు ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తుందని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకోవడం జరుగుతుందన్నారు. సమాజంలో చెడును పారద్రోలేందుకు పోలీస్ విభాగం కృషి చేస్తుందని కష్ట సమయాల్లో విజయం సిద్ధించాలని, వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు ఎలాంటి అపాయాలు లేకుండా ఆయు రారోగ్యాలతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఐశ్వర్యంతో జీవించాలని కోరారు. అనంతరం ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భర్త చేతిలో భార్య మృతి






నెల్లికుదురు అక్టోబర్ 3 మేజర్ న్యూస్( సూర్య) భర్త భార్యను గొడ్డలితో హతమార్చిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన చీకటి నరేష్ పెద్ద కుమారుడు విక్రమ్ మద్యం సేవించి ఇంటికి ఆలస్యంగా రావడంతో మొదలైన గొడవ కాస్త పెరగడంతో తండ్రి కొడుకుల మధ్య తల్లి గొడవ సర్ది చెప్పడానికి రావడంతో తల్లి కారణంగానే కొడుకు ఇలా తయారయ్యాడని ఆగ్రహానికి లోనైన తండ్రి గోడ్డలితో తన భార్య స్వప్న(40) నరకడంతో అక్కడికక్కడే మృతి చెందిందని మృతురాలి చెల్లెలు ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. తన అక్కకు న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

## విజయదశమి శమీ పూజలో డీసీపీ రాజమహేంద్ర నాయక్





జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 03):- జనగామ జిల్లా కేంద్రంలోని. స్థానిక గుండ్ల గడ్డ కాలనీలోని. శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో. శ్రీ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా. డీసీపీ రాజమహేంద్ర నాయక్ గారిచే శమీ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ తరపున దేవాలయ అర్చకులు శ్రీ గంగు సామామూర్తి శర్మ గారిచే పట్టు వస్త్రాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ, శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నా సొంత గుడిగా భావిస్తున్నాను అని, అందరికీ జమ్మి పత్రి ఇచ్చి, ఆదరణ, ఆప్యాయతతో దసరా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సత్యం కోసం శ్రమించిన నిర్భయ జర్నలిస్టు ఎం.ఎస్.ఆచార్య




### - లయన్ కన్నా

జనగామ టౌన్ అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య: సత్యం కోసం అహర్నిశలు శ్రమించిన ఒక నిర్భయ జర్నలిస్టు, జర్నలిజం వృత్తిలో స్థిరపడిన వందలాది మంది జర్నలిస్టులకు ప్రత్యక్షంగానో పరోక్షంగానో గురువు గా కొనియాడబడిన పూజనీయులు, నిజాం పాలనకు వ్యతిరేకంగా స్వరం వినిపించిన స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన సామాజిక యోధుడు, ఇవన్నీ కలగలసిన మహనీయుడు ఎం.ఎస్.ఆచార్య అని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్, అగ్రగామి సంపాదకుడు కన్న పరశురాములు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నాలుగు దశాబ్దాల పాటు దేదీప్యమానంగా ప్రచురణ జరిగిన జనధర్మ వారపత్రిక అనంతర కాలంలో వరంగల్ వాణి దినపత్రిక వ్యవస్థాపక సంపాదకులు ఎం. ఎస్. ఆచార్య 101 వ జయంతి వేడుక శుక్రవారం జనగామ ఎన్ ఎం ఆర్ గార్డెన్ లో జరిగింది. పలువురు జర్నలిస్టులు, పుర ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కన్న పరశురాములు మాట్లాడుతూ ఆచార్య జ్ఞాపకాలను జీవిత ఘట్టాలను గుర్తుచేశారు. 1925, అక్టోబర్ 3 న సూర్యాపేట లోని మేనమామ గారింట్లో జన్మించిన ఆచార్య, స్వస్థలం నెల్లికుదురులో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి ఆ తర్వాత వరంగల్ లో చదువుకున్న ఆచార్య చిన్న వయసులోనే జాతీయోద్యమాల వాతావరణంలో అడుగుపెట్టారు. నిజాం పాలనలోని అన్యాయాలను భరించలేక గాంధీ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. దేశభక్తి ఆయనలో ఆరాటంగా మారి జీవితాంతం మార్గదర్శకంగా నిలిచింది. 1948లో ఆయన ఆంధ్రపత్రిక వరంగల్ రిపోర్టర్‌గా జర్నలిజం. వృత్తి ప్రారంభించారు. 1958లో జనధర్మ వారపత్రికను ప్రారంభించి సంపాదకుడిగా నడిపి, ప్రజాస్వామ్యానికి అద్దం పట్టే రీతిలో జర్నలిజం చేశారు. అనంతరం వరంగల్ వాణి అనే దినపత్రికను స్థాపించి, స్థానిక సమస్యలు, ప్రజా వాణి, అవినీతిపై పోరాటం ఆయన రాతలలో ప్రధానాంశాలయ్యాయి. వరంగల్ లో ప్రధాన సమస్యల పరిష్కారం, అభివృద్ధికి పత్రికా ముఖంగా సూచలిస్తూ.... సాహితీ సంస్థలను ప్రోత్సహిస్తూ, అనేక మంది కవులు కళాకారులను వెలుగులోకి తెచ్చిన మహనీయుడు ఆచార్య.నేను ముందుగా జనధర్మ కు వార్తలు పంపి ఎం ఎస్. ఆచార్య శిష్యుడిగా పత్రికా రంగంలో ప్రస్థానం మొదలు పెట్టి వారి ఆశీస్సులతో 1981 లో అగ్రగామి వార పత్రిక జనగామ నుండి ప్రారంభించి నేటికీ కొనసాగిస్తున్నాను. పాత్రికేయులుగా రాణించి ఉన్నత శ్రేణిలో ఉన్న వందలాది మందికి ఆచార్య గురూజీ అని చెప్పడంలో సందేహం లేదు. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు చిన్న పత్రికల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై వరంగల్ రాగానే స్థానిక చిన్న పత్రికల సంపాదకుల సమావేశం నిర్వహించి నన్ను సన్మానించి ఆశీర్వదించిన మహనీయుడు ఎం ఎస్ ఆచార్య అని గుర్తు చేశారు. "జర్నలిజం అంటే నిజం చెప్పడమే, అవినీతికి తలవంచడం కాదు" అన్నది ఆయన నమ్మకం. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో ఆయన తన పత్రికలను మూసివేయాల్సి వచ్చింది. ఈ సంఘటన ఆయన మనసుకు భారమై, కొన్ని నెలల్లోనే 1994లో ఆయన జీవిత యాత్ర ముగిసింది .ఎం.ఎస్.ఆచార్య జీవితం ఒక ఆదర్శం. నేటి యువ జర్నలిస్టులకు ఆయన నిబద్ధత, ధైర్యం, నిజాయితీ శాశ్వత ప్రేరణగా నిలుస్తున్నాయి. జర్నలిజాన్ని సమాజ సేవా మార్గంగా మలచిన ఆయన వారసత్వం ఎన్నటికీ మరచిపోలేని గొప్పతనం. ఆయన వారసత్వం లో రాణించిన అనేక మంది లో ఆయన చిన్న కుమారుడు మాడభూషి శ్రీధర్, మరో శిష్యుడు సాయిబాబు ఉదయం పత్రికలో పరిశోధన వ్యాసాలు రాసి పాత్రికేయులుగా రాణించారు. శ్రీధర్ అనంతర కాలంలో న్యాయ శాస్త్ర ఆచార్యునిగా అధ్యాపక వృత్తి లో స్థిరపడినా పాత్రికేయ ప్రతిభ ద్వార సమాచార హక్కు జాతీయ కమీషన్ స్థాయి కి ఎదిగి నీతి నిజాయితీలో తండ్రికి తగ్గ తనయునిగా గుర్తింపు పొందారు. సీనియర్ జర్నలిస్ట్ ఎన్. అనిల్ కుమార్ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఎం ఎస్ ఆచార్య పేరుతో జర్నలిస్టులకు అవార్డులు ఇస్తే బాగుంటుందని సూచిస్తూ వందన సమర్పణ చేశారు. పాల్గొన్నవారు టీజేయు అధ్యక్షుడు బుస రమేష్.




## ఘనంగా విజయదశమి వేడుకలు





దేవరుప్పుల అక్టోబర్ 03 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల వ్యాప్తంగా విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి. గ్రామాల్లో ప్రజలు ఆనందోత్సవాల నడుమ దసరా వేడుకలు చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి వేడుకలను పురస్కరించుకొని శమీ పూజ, ఆయుధ పూజ, వాహనాల పూజలు పూజారుల సమక్షంలో ఘనంగా చేసుకున్నారు. ఆయా గ్రామాల పెద్దలు పలువురు ప్రముఖులు వ్యాపారవేత్తలు రాజకీయ నాయకులు యువకులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం జమ్మి ఆకుతో అలయ్ బలయ్ పంచుకొని ఒకరికొకరు విజయదశమి పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దసరా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై సృజన్ కుమార్ ఆధ్వర్యంలో శాంతి భద్రతల నడుమ ప్రజలు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## దసరా వేడుకల్లో విషాదం

- డీజే వాహనం ఢీ
- 4 ఏళ్ల బాలుడు మృతి





గూడూరు అక్టోబర్ 3 మేజర్ న్యూస్( సూర్య): దసరా వేడుకల్లో ఏర్పాటు చేసిన డీజే వాహనం వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన గూడూరు మండలం కొల్లాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం మూడు గంటలకి కొల్లాపురం గ్రామంలో ఈ సం సందీప్ తండ్రి వెంకట నర్సు కు చెందిన టాటా ఎస్ ఏసి 24 టి ఏ 53 60 వాహనంలో బిజెపి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా విజయదశమి ఉత్సవాలకు పెట్టగా ఆ వాహనం నడిపిన ఈ సం సందీప్ తండ్రి నర్సు 16 సంవత్సరాలు టాటా ఏసీ వాహనాన్ని నిర్లక్ష్యంగా అతివేగంగా నడిపి పటేల్(4 )తండ్రి రాజు సంవత్సరాలు బాలుడుని వెనక నుండి బలంగా ఢీకొనడంతో తలకి బలమైన గాయం అవగా వెంటనే మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ల అబ్బాయిని పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారని ఎలాంటి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన డీజే వాహనం నడిపిన ఈసం సందీప్ పై మృతుడి తండ్రి సోలం రాజు తండ్రి వెంకట నర్సుఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతికి కారణమైన డీజే వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు.

# గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరు నిజం చేయాలి

## - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి




శాయంపేట, అక్టోబర్ 3,మేజర్ న్యూస్ సూర్య : గాంధీ జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల భుచ్చిరెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి గురువారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను,ఆయన కళ్ళ కలలను ప్రతి ఒక్కరు ఆచరించి సాకారం చేసినప్పుడే గాంధీజీకి ఘనమైన నివాళిఅని అన్నారు. సమస్త మానవాళికి బాపూజీ ఎంచుకున్న మార్గం ఆచరణీయమని అభిప్రాయపడ్డారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల ద్వారా బ్రిటిష్ పాలన బలహీనపరిచి దేశం స్వాతంత్రం పొందడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా సమానత్వం, శాంతి కోసం చేపట్టిన ఎన్నో పోరాటాలకు ఆయన జీవితం, సిద్ధాంతాలు ప్రేరణగా నిలిచాయని అన్నారు. సామరస్యం, సమానత్వం, న్యాయం కోసం గాంధీజీ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన కలలను నిజం చేయడమే ఆ మహాత్ముడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గాంధీ ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, వైనాల కుమారస్వామి, దుబాసి కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, వలి హైదర్, చింతల రవిపాల్, బాసని మార్కండేయ, రవి, మహమ్మద్ రఫీ, వెంకటరమణ, చిరంజీవి, సంపత్, వీరన్న, రాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ వ్యాధి సోకి యువకుడి మృతి




చెన్నారావుపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్ సూర్య : రేబిస్ వ్యాధి సోకి యువకుడు మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండలం ఈర్య తండాలో శుక్రవారం చోటు చేసు కుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ఈర్య తండకు చెందిన గుగులోతు రాజు (25)అనే యువ కుడిని గత కొంత కాలం క్రితం గ్రామంలో ఉండే వీధి కుక్క కరవడంతో, అది పట్టించుకోకుండా ఉండడంతో ఈనెల 1వ తారీఖు నాడు అస్తవ్యస్త గురి కావడం జరిగింది.వెంటనే వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స చేస్తున్న సమయంలోనే పరిస్థితి విశమించి మరణించడం జరిగింది. అనంతరం గ్రామానికి తరలించి అంతక్రియలు నిర్వహించారు ఒక్కసారిగా యువకుడు మరణించడంతో గ్రామంలో విషాద ఛాయలు అములుకున్నాయి..

# కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జిగా బండ కింది హరిబాబు ఎన్నిక

- కాంగ్రెస్ పార్టీ నాయకుల ఉత్సాహం
- జెడ్పిటిసి ఎన్నికలలో అభ్యర్థిగా అవకాశం ఇవ్వండి
- కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు



బచ్చన్నపేట అక్టోబర్ 3 మేజర్ న్యూస్ (సూర్య) జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రాజకీయం షురూ అయింది. మండల ఇన్చార్జిగా బండ కింది హరిబాబును జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నియమించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీటు ఆశిస్తున్న జెడ్పిటిసి అభ్యర్థులు దరఖాస్తులను మండల ఇన్చార్జికి అందజేశారు. జెడ్పిటిసి అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, నిడిగొండ శ్రీనివాస్, ఇజ్జగిరి రాములు,గిద్దెల రమేష్, వంచ వెంకటరెడ్డి ప్రధానంగా దరఖాస్తు చేసుకోగా, ఎంపిటిసి అభ్యర్థులుగా బచ్చన్నపేట ఎంపిటిసి 1 కు గుర్రపు బాలరాజు, కోడూరి మహాత్మ చారి దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట ఎంపిటిసి 2 కు జిల్లా అనంతలక్ష్మి, రాజేశ్వర్ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ బండ కింది హరిబాబు, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ మాట్లాడుతూ ఈరోజు జెడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా 13 మంది దరఖాస్తు చేసుకున్నారని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరీ ప్రతాపరెడ్డి దృష్టికి ఈ సమాచారాన్ని తీసుకువెళ్తామని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీటు ఎవరికి వచ్చినా అందరూ కలిసి అభ్యర్థి నీ గెలిపించి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జిల్లా సందీప్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, చెరుకూరి శ్రీనివాస్, కంఠం కరుణాకర్, గంగరబోయిన మహేందర్, కొండా హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మృతిదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించిన ట్రాక్టర్ ఓనర్ యూనియన్ సభ్యులు



చెన్నారావుపేట అక్టోబర్ 3 మెజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండల కేంద్రం లోని ఈర్య తండకు చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యుడు గుగులోతు బద్రు కుమారుడు రాజ్ కుమార్ కుక్క కాటుకు గురై శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందగా. ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు మృతదేహంపై దేహం పై పూలమాల వేసి నివాళులర్పిచారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గొడిశాల మల్లయ్య ఉపాధ్యక్షులు చందు, కార్యవర్గ సభ్యులు వల్ల సదయ్య, పిట్టల అనిల్, రోడ్డ రవి, కుండే కర్ణాకర్ , లక్క ఇంద్రయ్య, జిడ్డి రాజు, జిడ్డి ప్రవీణ్, జిడ్డి బాబు తదితరులు ఉన్నారు.

# ఆత్మకూర్‌లో అక్రమంగా 42 లీటర్ల గుడుంబా రవాణా చేస్తూ ఇద్దరు పట్టివేత



ఆత్మకూర్ అక్టోబర్ 03 మేజర్ న్యూస్ సూర్య : నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గుడుంబా రవాణా చేస్తూ పోలీసులకు అడ్డంగా దొరికిపోయిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం 2:30 సమయంలో ఆత్మకూరు శివారులోని దర్గా సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు, మోటార్ సైకిల్ పై, అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరిని ఆపి తనిఖీ చేయగా, వారి వద్ద గల సంచిలో మొత్తం 21 గుడుంబా ప్యాకెట్లు ఒక్కటి 2 లీటర్లు,గా ఉన్నట్లు కనుగొన్నారు. మొత్తం గుడుంబా పరిమాణం 42 లీటర్లు గా గుర్తించారు, దాని అంచనా విలువ సుమారు 8,400 రూపాయలు గా దర్యాప్తులో తెలిపారు, మహిళను ముందుగా గుర్తించగా, ఆమె పేరు మూడు శారథ (55), మరియు బండి నడిపిన మైనర్ యువకుడు హలావత్ తిరుపతి (16)గా గుర్తించారు. శారథ గత కొన్ని రోజులుగా గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి గుడుంబా కొనుగోలు చేసి, ఆత్మకూర్ పరిధిలో లీటర్‌కు రూ. 200 చొప్పున విక్రయిస్తున్నట్టు విచారణలో వెల్లడైంది, బండి నడిపిన యువకుడికి డబ్బులు ఇచ్చి తనతో తీసుకొచ్చినట్టు మహిళా అన్నట్లు తెలిపారు,పోలీసులు వారి వద్ద నుండి గుడుంబా సీజ్ చేసి, రసాయన పరీక్షల నిమిత్తం శాంపిల్ నమూనాగా తీసుకున్నట్టు తెలిపారు, పట్టుబడిన ఇద్దరినీ మరియు టీ వి ఎస్ బండిని స్టేషన్‌కు తరలించి, సంబంధిత కేసు నమోదు చేసి వీరిద్దరిపై చర్యలు, తీసుకున్నట్లు సీఐ సంతోష్, తెలిపారు,కార్యక్రమంలో కె.శ్రీనివాస్, జె శ్రీనివాస్, పి.స్వాతి పాల్గొన్నారు.